## మెడికల్ కళాశాల నిర్మాణ స్థలానికి

# హద్దులు ఏర్పాటు చేయాలి

టెండర్ నోటీసు జారీ చేసి త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

2 లో




దిన పత్రిక

# సూర్య



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 27 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10


# అర్ధ శతాబ్దానికి ఎస్టీకి దక్కిన రిజర్వేషన్



**వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఎస్టీకి కేటాయింపు**

**ఉవ్విళ్లూరుతున్న ఆశావహులు**

**మానుకోట జిల్లా మార్కెట్ పీఠంపై మెరువనున్న గిరిపుత్రులు**

మహబూబాబాద్ ప్రతినిధి పిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా మార్కెట్ ఏర్పాటై సుమారు అర్థ శతాబ్దం కావొస్తుంది. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్టీ జనరల్ రిజర్వేషన్ కావడంతో అధికార పార్టీ శ్రేణులలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో ఎస్టీ అభ్యర్థులు నిలబడి భారీ మెజార్టీ తో గెలుపొందారు. పార్లమెంటు సెగ్మెంట్ కూడా ఎస్టీ రిజర్వుడు కావడం తో త్వరలో ఎన్నికలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత మహబూబాబాద్ వ్యవసాయ మిగతా 2లో..

# ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరూ తమఆదాయంలో కొంత భాగం పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పిలువుని చ్చారు. ఆర్థిక వారోత్సవాలు భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ ,డి ఆర్ డి ఓ పి డి కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి సంబంధిత బ్యాంకు మిగతా 2లో..



## ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించే విధంగా

# అధికారులు చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్: ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవా రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా మిగతా 2లో..

## ప్రజావాణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

**జాతర విజయవంతం చేసిన అధికారులకు అభినందనలు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్): కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మిగతా 2లో..

# అర్ధ శతాబ్దానికి
# ఎస్టీకి దక్కిన రిజర్వేషన్




మొదటి పేజీ తరువాయి..

మార్కెట్ కమిటీ చైర్మన్ కు గిరిజనులకు పెద్దపీట వేయడం తో నామినేటెడ్ పదవి , ప్రోటోకాల్ ఉండటం తో అధికార పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులుతమ అధినేత ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ముమ్మర యత్నాలు చేస్తున్నారు. డోర్నకల్ నియోజకవర్గానికి చైర్మన్ పదవి,మహబూబాబాద్ నియోజక వర్గానికి వైస్ చైర్మన్ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.ఈ సారి అదే పద్ధతి కొనసాగే అవకాశం ఉండటంతో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యే ల అనుచరులకు పీఠాన్ని కట్టబెట్టేందుకు సమాలోచన చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే భర్తీ చేయవచ్చనే ఊహాగానాలు వెలువెత్తుతున్నాయి.ఏది ఏమైనా మొదటి సరిగా ఎస్టీ జనరల్ రిజర్వేషన్ కావడం తో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిఎవరిని వరించనుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి



మొదటి పేజీ తరువాయి..

అధికారుల సమక్షంలోఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే ఆర్బిఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2024- గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగించుటకు భారతీయ రిజర్వు బ్యాంక్ ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో అక్షరాస్యత నిర్వహిస్తోందన్నారు.ప్రతి మనిషి తమ ఆర్థిక స్వీయ నియంత్రణకు బడ్జెట్ వేసుకొని, తమ సంపాదనలో కొంత భాగం సాధారణ ఖర్చుల కోసం, మరికొంత భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు అలవాటు చేసుకోవాలని తద్వారా ఆర్థిక ఇబ్బందుల బారిన పడకుండా ఉంటారన్నారు.భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం విద్యార్థులకు చేరాలని ఉద్దేశంతోఈ కార్యక్రమం చేపట్టామన్నారు.సురక్షితమైన బ్యాంకింగ్ విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. డిజిటల్ చెల్లింపులతో పాటు, సైబర్ నేరాల బారిన పడకుకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.. ఇతరులకు ఏటీఎం పిన్ నంబరు, బ్యాంక్ వివరాలు చెప్పకూడదన్నారు. అందరూ డిజిటల్ లావాదేవీలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు విద్యాలక్ష్మి పోరల్ ద్వారా తకణమే రుణాలు మంజూరు. చేసేలా బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



మొదటి పేజీ తరువాయి..

మొత్తం మూడు 3 దరఖాస్తులు రాగా 2 రెవెన్యూ, 1 ఇతర శాఖ కు చెందినవి ఉన్నాయి. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం మహా జాతర విజయవంతం చేసిన అధికారులందరికీ ప్రత్యేక అభినంద నలు తెలిపారు. మేడారం మహా జాతరలో అధికారుల అంచనాలకు మించి భక్తులు అధిక సంఖ్యలో వచ్చినప్పటికీ అధికారులు సమర్థవంతం గా విధులు నిర్వర్తించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతరను విజయవంతం చేశారని అన్నారు. జాతర ముగిసిన అనంతరం కూడా మేడారం పరిసర ప్రాంతాలలో పరిశుద్ధ పనులు కొనసాగుతున్నా యని అన్నారు. జిల్లా అధికారులు వచ్చే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణుగోపాల్, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, వైద్య అధికారి అలేం అప్పయ్య , షెడ్యూల్ కులాల అధికారి తుల రవి, పంచాయతీరాజ్ అజయ్ కుమార్, ఎల్డిఎం రాజ్ కుమార్, ఎమ్మార్వో విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి..

పట్నాయక్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు పరిష్కరిం చేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి లో మొత్తం 91 వినతులు అందినట్లు చెప్పారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 26 నుంచి మార్చి రెండవ తేది వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత అవగాహన వారోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ శుభం నాగరాలే, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, అధికారులు ఉమారాణి, రామ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాల నిర్మాణ స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:మెడికల్ కళాశాల నిర్మాణ స్థలాన్ని చదును చేసి త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలనిజిల్లా కలెక్టర్ అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు సోమవారం భూపాలపల్లి లోని మంజూర్ నగర్ రామప్ప కాలనీ ని అనుకోని ఉన్న 22 ఎకరాల ప్రభుత్వ భూమిని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి కేటాయించడం జరిగిందని ఇందుకనుగుణంగా ఆర్ అండ్ బి అధికారులతో కలిసి స్థలాన్ని సందర్శించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎత్తు పల్లాలుగా ఉన్న భూమిని చదును చేసి చుట్టూ బౌండరీలు ఏర్పాటు చేసి టెండర్ నోటీస్ లు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు వర్షపు నీరు నిలువకుండా ఇరిగేషన్ ఈ ఈ తో సూచనలు తీసుకుని నీరు నిలువకుండా కాలువను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు టెండర్ ప్రాసెస్ ను పూర్తి చేసి త్వరితగతిన నిర్మాణ పనులను చేపట్టి సకాలంలోనే బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ వేంకటేశ్వర్లు,డి ఈ రమేష్ లు పాల్గొన్నారు.

# ఆర్థిక వ్యవహారాలలో ప్రజల్లో చైతన్యం పెరగాలి



## అదనపు కలెక్టర్ డేవిడ్

మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి, 26,మేజర్ న్యూస్(సూర్య):ఆర్థిక వ్యవహారాలలో ప్రజల్లో చైతన్యం పెంచేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు.సోమవారం భారతీయ రిజర్వ్ బ్యాంకు రూపొందించిన పోస్టర్లను, పుస్తకాలను జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక వ్యవహారాలపై ప్రజల్లో చైతన్యం అవసరమన్నారు.అదేవిధంగా సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తత అవసరమన్నారు.బ్యాంకు లావాదేవీల పట్ల నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని అందుకు కావలసిన నైపుణ్యాలను పెంపొందించు కొని రుణాలపై విస్తృత అవగాహన పొందాలని సూచించారు.రుణాలపై అవగాహన లేకుండా పొందకూడదన్నారు.

ప్రజలు కూడా తమ సొమ్మును కూడబెట్టుకోవడంతోపాటు పెంపొందించుకునేందుకు ఎన్నో మార్గాలు ఉన్నాయని వాటిని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థిరాస్తుల కోసం ఉన్నత విద్య కోసం రుణాలు పొందవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి, డి ఆర్ డి ఎ పిడి పురుషోత్తం, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్ ఎస్సీ వెల్ఫేర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ నరసింహస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొలువైన ఏసిపిఎస్ నూతన కార్యవర్గం



వరంగల్ టౌన్ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి నూతన కార్యవర్గం సోమవారం ఎనికాయ్యింది. ఎసిపిఎస్ కన్వీనర్ దేవ అరవింద్ బాబు అధ్యక్షతన స్థానిక ఏవివి కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎసిపిఎస్ జాతీయ అధ్యక్షులు, ఫౌండర్ గందె ప్రేమ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు బొద్దుకూరి కిరణ్ కుమార్లు, హాజరై ఎన్నికైన నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా చందా జగదీశ్వర్, కార్యదర్శిగా గదే వాసుదేవ్, కోశాధికారిగా సిహెచ్ నాగరాజు,ల తో పాటు మిగతా కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గం ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఏసీపిఎస్ తరపున అలుపెరుగని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్టి మల్ల శ్రీనివాస్ రావు, జిల్లా అధ్యక్షులు భువనగిరి రాజన్న, సంయుక్త కార్యదర్శి వి నూతన కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రమేష్, గుండా రాము, దార పూర్ణ, కార్యదర్శిలు వాసుదేవ్, వెంకటేశ్వర్లు, రమేష్, ముఖ్య సలహాదారులు గుండ సంతోష్ కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు యేలగందుల రాజు, ఎ సి పి ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవు

## -మహదేవపూర్ సీడీపీఓ ఆర్ రాధిక

## దేవరాంపల్లి లో బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



కాటారం, ఫిబ్రవరి 26, మేజర్ సూర్య న్యూస్: బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని మహదేవపూర్ సీడీపీఓ ఆర్ రాధిక అన్నారు. సోమవారం దేవరాంపల్లి గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందనే సమాచారంతో జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామి తో కలిసి బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వధూవరులకు వారి కుటుంబ సభ్యులకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను, చట్ట పరంగా తీసుకునే చర్యలను వివరించారు. బాలికను తమ సంరక్షణలోకి తీసుకొని బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని సీడీపీఓ తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అరుణ, చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి, డీసీపీయూ కౌన్సిలర్ శైలజ, మాజీ సర్పంచ్ రాహుల్ అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణ, కానిస్టేబుల్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ఎస్ఐ సిఐలను సన్మానించిన రవి సింగ్ రాథోడ్



గూడూరు ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్( సూర్య ): మాజీ సర్పంచ్ రవి సింగ్ రాథోడ్ గుండెంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి గూడూరు సిఐ బి రాజు, ఎస్సు సిహెచ్ నగేష్ లను గౌరవంగా కిలిసి శాలువా తో సన్మానించారు, నాయకులు.కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంది కృష్ణ, సీనియర్ నాయకులు చీకటి శ్రీనివాస్, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కందిక శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాదావతు బాలు నాయక్,తేజవత్ భాస్కర్ తది తరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్య, వైద్య ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

## రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మండల వైద్యాధికారిణి నాగరాణి

మొగుళ్లపల్లి ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: మంగళవారం యాదగిరిగుట్టలో జరగబోయే ప్రజారోగ్య మరియు వైద్య ఉద్యోగుల 3194 యూనియన్ 55వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా నాయకులు హర్షం స్వామి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని మొగుళ్లపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో యూనియన్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను డాక్టర్ నాగరాణి ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ జిల్లా నాయకులు హర్షం స్వామి మాట్లాడారు. ఉద్యోగులకు రావాల్సిన 4 డీఏలను, న్యాయమైన పీఆర్సీని అతి త్వరలో ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి అన్ని బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. 317 జీవోలో అన్యాయం జరిగిన ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. వైద్య, ఆరోగ్యశాఖలో ఏర్పాటుచేసిన 142 జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల పీఆర్సీని కాలయాపన చేసి ఉద్యోగులకు ఎనలేని నష్టం చేసిందన్నారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించి న్యాయమైన పీఆర్సీని ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు తాళ్లపల్లి రవీందర్, హెల్త్ ఎడ్యుకేటర్ రేష్మ, సూపర్వైజర్ సునీత, ల్యాబ్ టెక్నీషియన్ హర్షం సంపూర్ణ, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం సునీత, శ్రీను వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల బస్సు డ్రైవర్ల సంఘం మండల అధ్యక్షుడిగా రాజు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండల లోని ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ల సంఘం మండల అధ్యక్షులుగా లక్కరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నర్సంపేట నియోజకవర్గం లో జరిగిన బస్సు డ్రైవర్ల సమావేశంలో ఆయనను మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా నర్సంపేట డివిజన్ కార్యవర్గ సభ్యులుగా పాశం మల్లికార్జున్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డ్రైవర్ యూనియన్ నాయకులు నూతనంగా ఎన్నికైన వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల బస్సు డ్రైవర్లు భాగవత రమేష్, టేకుల స్వామి, రఘు, అనిల్ కుమార్, సునీల్, ముప్పిడి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వనం మైసమ్మ విగ్రహ దాతకు సన్మానం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించేకంట మహేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా వనం మైసమ్మ విగ్రహ దాతగా పాపయ్యపేట గ్రామానికి చెందిన మోతుకూరి రాధ రాఘవులు గౌడ్ ముందుకు వచ్చారు. వనం మైసమ్మ విగ్రహ దాతగా ముందుకు వచ్చినందుకు గాను పాపయ్యపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ కుల పెద్దమనిషి మేడి ప్రభాకర్ గౌడ్ , కుల సంఘం అధ్యక్షులు కత్తి స్వామి గౌడ్, మాజీ అధ్యక్షులు బండి రమేష్ గౌడ్, తాళ్ల సమ్మయ్య గౌడ్, పెరుమండ్ల ఎల్ల గౌడ్, రామగౌని రవి గౌడ్, మేడి సంతోష్ కుమార్ గౌడ్, బత్తిని యాకంబ్రం గౌడ్, మేడి సాయి కృష్ణ గౌడ్, మేడి అన్వేష్ కుమార్ గౌడ్, బొల్లపల్లి శివాజీ గౌడ్, పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మూడు కమల శ్రీనులను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



గూడూరు ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) కోబల్ తండా గ్రామపంచాయతీ ను అభివృద్ధి పదంలో నడిపించిన సర్పంచ్ మూడు కమల శీను నాయక్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని కోబాల్ తండా గ్రామపంచాయతీ ప్రజలు కలిసి పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మూడు కమల శీను ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 సంవత్సరాలు ప్రజలను గుర్తు పెట్టుకొని రాత్రి పగలు ప్రజల కోసం 5 సంవత్సరాలు పని చేశానని నాకు సర్పంచ్ గా గ్రామస్తులు నాపై నమ్మకం ఉంచి సర్పంచిగా గెలిపించుకోవడం సంతోషకరమైన విషయం ప్రజల నమ్మకాన్ని నేను ఒమ్ము చేయకుండా గ్రామ ప్రజలకు మా గ్రామ పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ తో పాటు సిబ్బంది అందరం ప్రజలకు అందుబాటులో ఉండి ఐదు సంవత్సరాలు పనిచేసిన అవకాశం నాకు దొరకడం సంతోషమైన విషయం గ్రామస్తులు మళ్లీ నాకు అవకాశం ఇస్తే సర్పంచ్ గా మీకోసం పనిచేస్తానని హామీ ఇస్తున్నానని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో చిన్న ఎల్లాపురం ఎంపీటీసీ బోడ కవిత భాస్కర్ నాయక్ గ్రామ నాయకులు జాటోత్ రమేష్ తేజావత్ శ్రీనివాస్ భూక్యా నాగరాజు తేజావత్ హరి సింగ్ జాటోత్ మోతిలాల్ బానోత్ బాలు తేజవత్ మంగీలాల్ బుక్య బాలాజీ బోడ బిచ్చ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్

మహబూబాబాద్, ప్రతినిధి, ,ఫిబ్రవరి 26,మేజర్ న్యూస్ (సూర్య):గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ తెలిపారు. సోమవారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ ప్రజల నుండి 76 దరఖాస్తులను స్వీకరించారు. అధికారులు గ్రీవెన్స్ లో వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించి ప్రజలకు సమాధానం తెలుపాలన్నారు.ఈ సందర్భంగా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన తాళ్ల సోమలక్ష్మి గ్రామంలోని తనకు చెందిన భూమి సర్వేనెం .110,111,112 గల మిగులు భూమి వేరే ఇతర వ్యక్తులు తమ పేర్లపై నమోదు చేసుకున్నారని రీ సర్వే చేసి తన భూమిని తనకు రిజిస్ట్రేషన్ చేసి పట్టా ఇవ్వాలని కోరారు.తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన డొనుక సౌజన్య,





తను వికాలంగురాలినని హైదరాబాద్ మెడికల్ బోర్డు ద్వారా జారీ చేసిన తన అంగవైకల్యానికి సంబంధించిన సర్టిఫికేట్ ఉన్నందున, వికాలాంగులకు ఇచ్చే ఫించను లో నమోదు చేసి తనకు లబ్ధి చేకూర్చాలని కోరారు. ఇరుగు వెంకటేష్,కప్పల సాయికిరణ్ షెడ్యూల్ కులాల హాస్టల్ నందు గత 8 నెలల నుండి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్నా తమకు జీతాలు రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని జీతాలు ఇప్పించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వం వారు ఇచ్చిన ఇళ్ళ స్థలాలలో ఇళ్ళ నిర్మాణం చేపడుతుంటే ఇతర వ్యక్తులు అడ్డుకుని ఇళ్ళ నిర్మాణం లో అడ్డు తగులుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన స్థలాలలో నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న వ్యక్తులపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, సిపిఓ సుబ్బారావు, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కాంగ్రెస్

### ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

### సవార్ లచ్చుమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే

నెల్లికుదురు ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్(సూర్య): గత ప్రభుత్వంలో దేవాలయ అభివృద్ధిని ఎవరు పట్టించుకోలేదని,ఏ ఒక్కరికి అసంతృప్తి కలగకుండా కాంగ్రెస్ పార్టీచేయూతగా నిలుస్తుందని మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ అన్నారు.సోమవారం మండలంలోని శ్రీరామగిరిలో శ్రీ సవర్ లచ్చుమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. దళితుల ఆరాధ్య దైవమైన లచ్చుమ్మ దేవత అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలకు చేరేందుకు అమ్మవారి దివ్య ఆశీస్సులు అందించాలని కోరుకుంటునానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తా : ఎమ్మెల్యే నా ఎన్నికలకు సహకరించిన శ్రీ రామగిరి గ్రామాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. సవర్ లచ్చుమ్మ దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యేను కుల పెద్దలు కోరడంతో తన సిడిఎఫ్ నుండి నిధుల మంజురి చేస్తానని హామీ ఇచ్చారు. రెండు రోజులపాటు నిర్వహించే వేడుకలను గ్రామ పురోహితులు శివాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కపిలవాయి కృష్ణమూర్తి,ఋత్వికులు పబ్బోజు ప్రవీణ్ శర్మ, గుండుజు వాసుదేవాచార్యులు ఆలయ సాంప్రదాయాలను, పూజా కార్యక్రమాలను దగ్గరుండి నడిపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల



అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, ఉపాధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసం లక్ష్మారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బెల్లి నరసయ్య, సహకార సంఘం డైరెక్టర్ మద్దెల సమ్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ధోనికేన జ్యోతి శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ గంజి గోవర్ధన్,ఆవుల వెంకన్న,ఇట్టే దేవేందర్ రెడ్డి,వెన్నం క్రాంతి రెడ్డి,వరి పెళ్లి పూర్ణచందర్,జంగా వంశి యాదవ్,జాటోత్ వీరన్న నాయక్,కుల పెద్దలు ఆరెపల్లి రామచంద్రు,ఎడ్ల వెంకన్న ఆరేపల్లి శ్రీను ఆలయ మేనేజ్మెంట్ కమిటీ ఉపేందర్ నవీన్ రమేష్ సుభాష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.





## లోక్ సభ ఎన్నికలలో ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలిపేందుకు

# గోపాల్పూర్ చౌరస్తాలో స్వీప్ అవేర్నెస్ కార్యక్రమం

### స్టేట్ స్వీప్ నోడల్ అధికారి భవాని శంకర్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి పి భాగ్యలక్ష్మి, మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారి రాజేష్




వరంగల్ జిల్లా ప్రతినిది ఫిబ్రవరి,26 మేజర్ న్యూస్ (సూర్య)రానున్న పార్లమెంట్ ఎన్నికల లో ఓటు యొక్క పర్సెంటేజ్ పెంచేందుకు స్వీప్ ఆక్టివిటీస్ లో బాగంగా సోమవారం రోజున వర్ధన్నపేట నియోజక వర్గం పరిధి గోపాల్ పూర్ లో జిల్లా స్వీప్ నోడల్ అధికారి పెద్ది రెడ్డి భాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో స్వీప్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్రస్వీప్ నోడల్ అధికారి భవాని శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వారికి జిల్లా నోడల్ అధికారి పుష్పగుచ్చం తో స్వాగతం పలికారు.ముందుగా ఓటు అవగాహన పై పాల్గొన్న వారిచే ఓటు పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో ఎక్కడైతే ఓటు పర్సెంటేజీ తగ్గిన ప్రాంతంలో ఓటరు అవేర్నెస్ పై స్వీప్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన మేరకు ఎన్నికల పర్వం - మన దేశానికి గర్వం అనే నినాదం తో ముందుకు వెళ్ళాలి అన్నారు.ఇది అన్ని శాఖల అధికారులు ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ప్రముఖ కూడళ్లలో మానవ హారాలు నిర్వహించి ఓటు పై ప్రతిజ్ఞ చేయించాలని అన్నారు.ఓటు యొక్కప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ తెలిసేలా చేయాలని వారు అన్నారు.ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల పై అవేర్నెస్ లో భాగంగా తక్కువ ఓటర్స్ నమోదైన ప్రాంతంలో 5000 పోలింగ్ స్టేషన్లను గుర్తించడం జరిగింది.వాటి పై స్వీప్ అవేర్నెస్ కల్పించడం లో బాగంగా సోమవారం గోపాల్ పుర్ లో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.దాన్లో భాగంగా వర్ధన్నపేట నియోజక వర్గం నుంచి పోలింగ్ బూత్ నెం 83 మరియు 87లో 50% కంటే తక్కువ పోలైనట్టు గుర్తించడం జరిగింది అన్నారు.తక్కువ పోలింగ్ జరిగిన ప్రాంతంలో ప్రజలను అవేర్నెస్ కల్పించి ఓటింగ్ శాతం పెంచేచా ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓట్లు వేయాలని అన్నారు.దీనిలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి తమ



తమ ఓటును వినియోగించు కివాలను అన్నారు.ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తో రాష్ట్ర నోడల్ అధికారి భవాని శంఖర్ ఇట్టి అంశం పై చర్చిస్తూ ఓటరు శాతం పెంచుటకు వారం వారం ఆక్షన్ ప్లాన్ ను మరియు మైక్రో ప్లానింగ్ ను ఒక్క ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతి,జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద,జిల్లా పంచాయితీ శాఖ అధికారి కల్పన,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, సంబంధిత అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ


చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మార్చి 3 నుండి మూడు రోజుల పాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి గోవిందరావు అధ్యక్షతన మండల లెవల్ టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మార్చి 3న ఆదివారం మండలంలోని 34 గ్రామాలలో కేటాయించిన 36 బూత్ లలో అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పని సరిగా వాక్సిన్ వేయించాలని తెలిపారు. మండలంలో 0 - 5 సంవత్సరాల పిల్లలు 2 వేల 123 మంది ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేయటానికి అన్ని శాఖల అధికారులు మండల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మార్చి 3 తరువాత 4, 5 తేదీలలో తప్పనిసరిగా గృహ సందర్శన చేసి మిగిలిన పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారిని రత్నమాల, మండల



పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, మండల పరిషత్ సూపరిండెంట్ గడ్డం దయాకర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ స్వప్న, తదితరులు, పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ విజయవంతం



పరకాల, ఫిబ్రవరి 26, సూర్య న్యూస్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం పరకాల పట్టణంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విజయ వంతం అయిందని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్లు అన్నారు. ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని టెన్త్ టాలెంట్ టెస్ట్ శారద స్కూల్, గరల్స్ హైస్కూల్, చైతన్య స్కూల్లో నిర్విహించి నట్లు చెప్పారు. టెన్త్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో బోర్డ్ ఎగ్జాం పట్ల ఉన్న భయాన్ని పాగొట్టడమే కాకుండా వారిలో ఉన్న సృజనా త్మకతను వెలికి తీయ డానికి ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు స్టాలిన్ శివ, రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్పర్సన్



పరకాల, ఫిబ్రవరి 26, సూర్య న్యూస్: పరకాల మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ పాలకవర్గ సభ్యులు, అధికారుల తో కలిసి పరిశీలించారు. చలివాగు వాటర్ ట్యాంక్ (పంప్ హౌస్) పైపు లైన్లు, ట్రాన్స్ ఫార్మర్, నూతనంగా నిర్మిస్తున్న స్మశాన వాటిక పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి,రెండవ వార్డు కౌన్సిలర్ ఒంటేరు జయ పాల్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎండి షబ్బీర్ అలీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలను నమ్మకండి



దామెర సూర్య (మేజర్ న్యూస్): సోషల్ మీడియాలో వస్తున్నటు వంటి అసత్య ప్రచారాలను నమ్మొద్దని పరకాల రూరల్ సీఐ రంజిత్ రావ్ పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు. ఒకవేళ ఎవరైనా అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో షేర్ చేసినట్లయితే ఆ యొక్క గ్రూప్ అడ్మిన్ తో పాటు షేర్ చేసిన వ్యక్తిపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ మధ్యకాలంలో రాజకీయ సంబంధ మైన విషయాలు వాట్సాప్ గ్రూప్ లలో షేర్ చేయడం పరిపాటి అయిందని అది నిజమా?కాదా?అని నిర్ధారణ చేసుకున్న తర్వాతనే ముందుకెళ్లాలనిసూచించారు. అదేవిధంగా యువత అక్రమ మార్గం లో పయనించకుండా తల్లిదండ్రులు కనిపెట్టాలని విద్యార్థులకు ఫోన్ దూరంగా ఉంచాలని వీలైనంతవరకు ఫోనుకు అలవాటు కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దామెర ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

## అడ్మిన్ అడిషనల్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రవి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 26 ,మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో అడ్మిన్ అదనపు డీసీపీ గా ఎన్. రవి సోమవారం భాద్యతలు చేపట్టారు. జోగులాంబ గద్వాల్ అడిషనల్ గా విధులు నిర్వహిస్తున్న అదనపు డీసీపీ రవి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ గా బాధ్యతలు స్వీకరించారు. 1991 పోలీస్ విభాగంలో చేరి ఎస్. ఐ, సి. ఐ గా మెదక్ జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించగా, డి ఎస్ పి గా సంగారెడ్డి, హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతాల్లో పనిచేసారు. గత ఏడాది అదనపు ఎస్పీగా పదోన్నతి పొందారు.

## సిపిని మర్యాద పూర్వకంగా కలిసిన అదనపు డిసిపి రవి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ అదనపు డిసిపి గా సోమవారం బాధ్యతలు చేపట్టిన రవి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందచేశారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా పనిచేయాలి

### కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ మహేష్



నెల్లికుదురు ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్(సూర్య): పార్లమెంటు ఎన్నికలలో మండల స్థాయి భూత్ అధ్యక్షులు గెలుపు దిశగాపనిచేయాలని కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ చీకటి మహేష్ గౌడ్ అన్నారు.సోమవారంమండల కేంద్రంలో పార్టీ సంస్థాగతఅంశాలపైమండల స్థాయి భూత అధ్యక్షుల ఆధ్వర్యంలోపార్లమెంటు ఎన్నికల విజయ సంకల్పయాత్ర శక్తి కేంద్రాలతో సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం కేంద్ర సెన్సార్ బోర్డునెంబర్ మహేష్,మండల పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో గెలుపు దిశగా పనిచేయాలని దిశా నిర్దేశం చేసామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాపారావు,ప్రభాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులుయుగంధర్,భూత్ అధ్యక్షులు పాల బిందెల మహేష్, సురేష్, సాగర్, రంజిత్ ,శ్రీను, యాకన్న, శ్రీను, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలి

### ఈనెల 28న ఆత్మకూర్‌లో ధర్నా

### బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఫిబ్రవరి 26, సూర్య న్యూస్ : అకారణంగా బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే ఒక ప్రకటన విడుదల చేశారు. పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలో జరుగు తున్న సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మ వార్ల దర్శనం కోసం తాను కుటుంబ సమేతంగా వెళ్లినప్పుడు కార్యకర్తలు జై తెలంగాణ నినాదాలు చేశారని చెప్పారు. నినాదాలు చేస్తే అదివారం తెల్లవారుజామున ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులను కిడ్నాప్ చేసిన విధంగా తీసుకొని వెళ్లి విచక్షణారహితంగా థర్డ్ డిగ్రి ఉపయోగించి చితక బాదిన కేసులో సిపి సమగ్ర దర్యాప్తు కోసం ఆదేశించినట్లు చెప్పారు. పూర్తి నివేదిక అందిన వెంటనే బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి థర్డ్ డిగ్రి ఉపయోగించి హింసించిన పోలీస్ అధికారుల పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మంగళవారం వరకు సమయం ఇవ్వాలని సిపి కోరడం జరిగిందన్నారు. సిపిపై ఉన్న నమ్మకంతో వేచి చూస్తామని తెలిపారు. ఒక



వేళ సంబంధిత పోలీస్ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకొని యెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 28న ఆత్మకూరు మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రస్తుత ఎమ్మెల్యేలు , ఎంపిలు, ఎమ్మెల్సీలు, జడ్పి చైర్మన్లు, పాల్గొంటారని చెప్పారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని చల్లా ధర్మారెడ్డి పిలుపు నిచ్చారు. సమావేశంలో వరంగల్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సంగెం జడ్పిటీసీ సుదర్శన్, దామెర వైస్ ఎంపిపి ఎండి జాకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఓడి సిఎం ఎస్ మిల్లులో కరెంటు మోటార్స్, సామాగ్రి మాయం

పరకాల ఫిబ్రవరి 26 , సూర్య న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలోని ఓడిసిఎంఎస్ మిల్లులో ఉండబడిన కరెంటు మోటార్స్ ఇతర సామాగ్రి లూటీ అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సుమారు 20 లక్షలకు పైగా సామాగ్రి గుట్టు చప్పుడు కాకుండా దొంగిలించబడడం జరిగిందని ఓ డి సి ఎం ఎస్ అధికారుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా పరకాల లోని కొందరు పదవులలో ఉండి గుట్టు చప్పుడు కాకుండా మింగేందుకు స్వాహా చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే. పరకాల పట్టణ కేంద్రంలోని జిల్లా ఓడిసిఎంఎస్ మిల్లు గత 50 ఏళ్ల క్రితం నుండి నడిచేది. గత కొద్ది సంవత్సరాలుగా మిల్లు మూలకు పడడంతో అందులో ఉన్న కరెంటు మోటార్స్ ఇతర సామాగ్రి గుట్టు చప్పుడు కాకుండా ఓడిసిఎంఎస్ డైరెక్టర్ మరియు అధికారుల సహకారంతో లూటీ చేసినట్లు





రైతులు ఆరోపిస్తున్నారు నిబంధనలు విరుద్ధంగా బహిరంగ టెండర్ వేయకుండా స్వాహా చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఓడిసిఎంఎస్ మిల్లు లూటీ పై జిల్లా డిసిఒ సంజీవరెడ్డి నీ వివరణ కోరగా. పరకాల పట్టణ కేంద్రంలో ఉండబడిన ఓడిసిఎంఎస్ మిల్లు లో సామాగ్రి లూటీ జరిగిన విషయం వాస్తవమే దీనిపై డీఎంవో కీరు నాయక్ ను విచారణ కు పంపించగా ఓడిసిఎంఎస్ మిల్లును పరిశీలించగా అందులో ఉండబడిన కరెంటు మోటార్స్ ఐరన్ చెక్కలు మాయమయ్యాయినట్లుగా ప్రాథమిక నివేదికను తయారు చేసుకొచ్చి ఇవ్వడం జరిగిందని దీనికి బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని చట్టం ఎవరికి చుట్టం కాదు అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని వారు అన్నారు.

# మూడోసారి మోదీని ప్రధాని చేయాలి

### దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బిజేపికి అండగా నిలవాలి

### బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్

పరకాల, ఫిబ్రవరి 26, సూర్య న్యూస్: ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్ల పాలనలో దేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడేలా చేశారని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం బిజేపి పట్టణ కార్యాలయంలో డాక్టర్ సంతోష్ కుమార్ ఈ నెల 29 వ తేది గురువారం పరకాలలో జరిగే విజయ సంకల్ప యాత్ర వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ దేశం మరింత అభివృద్ధి చెందాలంటే మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బిజేపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణచారి, కొలనుపాక భద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ వార్డు సభ్యులు మామిళ్ల



పల్లి సారంగపాణి, పట్టణ ఉపాధ్య క్షులు రంజిత్, సంగా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలం దృష్ట్యా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి



## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్: వేసవి కాలం దృష్ట్యా ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర అధికారులతో కలిసి వేసవి కాలంలో తాగునీటి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులతోకలిసి నాయిని రాజేందర్ రెడ్డి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో తాగునీటి పైప్ లైన్ల లీకేజి సమస్య ఎక్కువ ఉందని వాటి మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధర్మసాగర్, వడ్డేపల్లి, కేయూ ఫిల్టర్ బెడ్ల నుండి తాగునీటి సరఫరా బాగుండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఫిల్టర్ బెడ్ల అధికారులు ,సిబ్బంది అప్రమత్తం చేయాలని సూచించారు. తాగునీటి సమస్య లు రాకుండా ప్రతి రోజు ఈ అంశంపై అధికారులు సమీక్షించాలని తెలిపారు. నాయిమ్నగర్ నాలా అభివృద్ధి పనులు జరిగేటప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా దారి మళ్లింపునకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలన్నారు. నయిమ్ నగర్ నాలా అభివృద్ధి పనులు ప్రారంభం



కానున్న నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్ అంశంపై ట్రాఫిక్ సిఐ సితారెడ్డి ని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం రానున్న రంజాన్ పండుగ, సాగు నీటి కి సంబంధించిన అంశాలపై చర్చించారు. సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎంఎ భారీ, ఏసిపి కొత్త దేవేందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, మైనార్టీ వెల్ఫేర్ డిడి మేను శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పలువురి పరామర్శ



పర్వతగిరి (ఫిబ్రవరి 26 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామ ఉప సర్పంచ్ జీడి మల్లయ్య గారి దశదిన కర్మ కార్యక్రమంలో కల్లడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్ టిఆర్ఎస్ మరియు తదితరు నాయకులు ఆయన చిత్రపటానికి పువ్వులు చల్లి నివాళులు అర్పించారు..వారి యొక్క కుమారులు జీడి వలరాజు, సుభాష్ చంద్రబోస్, వరప్రసాద్ ను పరామర్శించి బ్రతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో ఏనుగల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్ , బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు బొట్ల భాస్కర్ , కల్లేడ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు పసుల శ్రీనివాస్ . తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన అల్లం నాగేశ్వరరావు



కేసముద్రం,ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఈజీఎస్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు దయాకర్, ఎంపీటీసీ కందాల కృష్ణమూర్తి,గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు,తండ వెంకన్న, పరిపూర్ణ చారి, ఆడప రమేష్, కోమాకుల రమేష్, కట్ల పాపయ్య, ఉప్పలయ్య, పందిరి రాజు, పలుస వెంకన్న, తండ శీను, సుధాకర్,రవి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పదో తరగతి విద్యార్థులకు పాపయ్యపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థి మొర్రి సంతోష్ పరీక్ష సామాగ్రిని సోమవారం పంపిణీ చేశారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కు పెన్నులు, ప్యాడులు, ఎరైజర్లు, చాక్ మార్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల జీవితంలో పదో తరగతి ఎంతో ముఖ్యమైనదని పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్తును నలుగురికి ఆదర్శంగా మలుచుకోవాలన్నారు. పబ్లిక్ పరీక్షలు అంటే భయాన్ని వీడాలని ప్రతి సబ్జెక్టులో పట్టు సాధించి ప్రశాతంగా పరీక్షలు రాయాలని పాఠశాలలో వంద శాతం ఫలితాలు తీసుకువచ్చి ఉపాధ్యాయులకు, మీ తల్లిదండ్రులకి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. పదోతరగతి అనంతరం వేయబోయే ప్రతీ అడుగు మీ జీవితంలో కీలక మెట్టుగా ఉండాలని పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయికి వెళుతున్న ప్రతి విద్యార్థి సెలవుదినాలను వృధా చేయకుండా భవిష్యత్ ను నిర్దేశించుకొని జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలన్నారు. దీనికోసం విద్యార్థి స్థాయి నుండే పక్కా ప్రణాళికతో ముందుకుపోవలసి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జాటోతు యాకుబ్, పూర్వ విద్యార్థులు కొత్తపెల్లి కృష్ణ, బండి రాజు, ఉపాధ్యాయులు ప్రతాప్, రవీందర్, నరసింహస్వామి చంద్రకళ, ప్రతిమ, వెంకటరమణ, అటెండర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ నలంద నలంద పాఠశాలలో ఫేస్ట్ ప్రోగ్రాం

తొర్రూర్ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణంలోని శ్రీ నలంద విద్యాలయ ,ప్రిన్సిపాల్, పాలడుగు .రవీందర్, ఆధ్వర్యంలో, స్మార్ట్ ,లివింగ్, ప్రోగ్రాంలో భాగంగా ఫ్యామిలీ పేస్ట్ ఫ్యామిలీ ఇస్ ఫస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. వారికి ప్రిన్సిపాల్ ఘన సన్మానం నిర్వహించినారు. ప్రిన్సిపాల్ ,మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుండే కుటుంబ విలువలు తెలిసేలా పెంచాలని,,తల్లిదండ్రులు చేసే కృషి మీద పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు.. కార్యక్రమంలో అకడమిక్ ఇంచార్జ్, డి, యాకన్న, మాట్లాడుతూ ,పిల్లలు, తల్లిదండ్రులు,, గురువులు, కుటుంబ పెద్దలు ,అందరితో భక్తిశ్రద్ధలతో మర్యాదగా మెలగాలని చిన్నారులను కోరినారు. .ఈ కార్యక్రమంలో చైర్మన్ .మల్లెంపాటి .. శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య ఏ.జి.ఎం ..రామ్ కి. ,జోనల్ ,అకడ మిక్., కోఆర్డినేటర్లు., మహేష్ , శ్రీహరి,, జోనల్ ప్రైమరీ, కోఆర్డినేటర్ ,అశ్విన్ ,ప్రైమరీ, ఇంచార్జ్ ,పుష్ప. ప్రీ ప్రైమరి, ఇంచార్జ్ ,శ్వేతా రెడ్డి ,ప్రోగ్రాం ఇంచార్జ్ ,జగదీశ్వర్ ,స్మార్ట్ లివింగ్ ,ప్రోగ్రాం ,ఇంచార్జ్ .స్వాతి ,మరియు ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## తెలంగాణ టూరిజం ఎండికి శుభాకాంక్షలు తెలిపిన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్



భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 ( సూర్య మేజర్ న్యూస్ ): తెలంగాణ టూరిజం ఎండి కే .రమేష్ నాయుడుకు డీజీ నుండి ఐజిగా పదోన్నతులు పొందిన సందర్భంగా టూరిజం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి కలిసి పుష్పగుచ్ఛ మిచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సోమవారం తెలంగాణ టూరిజం కార్యాలయంలో టూరిజం ఎండి కి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ రమేష్ నాయుడు ఎంతో అంకితభావంతో పనిచేసేవారని, వారు టూరిజం సంస్థకు ఎండిగా రావడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. రమేష్ నాయుడు ఇలాంటి ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నామని రాజమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేత్ర, హనుమంతు రెడ్డి, శ్రీధర్, రాజ్ కుమార్, యాదవ్, విజయ్ కుమార్, శేషు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి సంపూర్ణ మద్దతు ఇవ్వండి

# మరోసారి మోడీని గెలిపించండి




### విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

### బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి సంపూర్ణ మద్దతు ఇచ్చి మరోసారి మోడీని గెలిపించేందుకు కృషి చేయాలని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పిలుపునిచ్చారు.హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో మార్చ్ 01న వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరిగే విజయసంకల్ప యాత్ర సన్నాహక సమావేశం బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారి డా.వి.మురళీధర్ గౌడ్, మాజీ మేయర్ డా.టి. రాజేశ్వర్ రావు తో కలిసి రావు పద్మ హాజరై మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా బిజెపి రాష్ట్ర నాయకత్వం అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్ర లో భాగంగా కాకతీయ - భద్రకాళీ క్లస్టర్ బస్సు యాత్ర మార్చ్ 1 న వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుంది అదే రోజు ఉదయం 10:00 గంటలకు హనుమకొండ వెయ్యి స్థంబాల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హనుమకొండ చౌరస్తా లో ఉదయం 10:30 గంటలకు కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.మీటింగ్ అనంతరం వయా పోలీస్ హెడ్ క్వార్టర్స్, అమరవీరుల స్థూపం, నుండి కాజీపేట వరకు బైక్ ర్యాలీ ఉంటుంది అని తెలిపారు.ఈ యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారి డా.వి.మురళీధర్ గౌడ్, మాజీ మేయర్ డా.టి. రాజేశ్వర్ రావు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశినీ సదానందం గౌడ్, నియోజకవర్గ ప్రభారి నరెడ్ల ప్రవీణ్ రెడ్డి, కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్లు రావుల సుదర్శన్, మిద్దేల బాబు, జిల్లా పదాధికరులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, ఇంఛార్జిలు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ లేని బీసీ కాలనీ

### కాలనీలో మురికి గుంటలు

### మురికిగుంటలలో దోమల నివాసం

### జ్వరాలకు గురవుతున్న ప్రజలు



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో డ్రైనేజీ సౌకర్యం లేదు. దీంతో ఆ కాలనీలో మురికి గుంటలు ఏర్పడ్డాయి. ఆ మురికి గుంటలపై దోమలు నివాసం ఏర్పరచుకుని జనాలను వ్యాధులకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే పలువురు జ్వరాల బారిన పడి చికిత్సలు పొందుతున్నారు. సర్పంచుల కాలం ముగియక ముందు మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ మోటె ధర్మారావు మురికిగుంటలు ఏర్పడకుండా..దోమలు వృద్ధి చెందకుండా..తగు జాగ్రత్తలు తీసుకునేవారు. కానీ సర్పంచ్ ల పదవీకాలం ముగిసినప్పటి నుంచి గ్రామ స్పెషల్ అధికారుల పాలనలో బిసి కాలనీవాసుల డ్రైనేజీ సమస్యపై దృష్టి సారించకపోవడంతో ఈగలు, దోమలు వృద్ధి చెంది..ప్రజలను జ్వర పీడితులను చేస్తున్నాయి. తక్షణమే గ్రామ స్పెషల్ అధికారి స్పందించి ప్రస్తుతం మురుకి గుంటలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, దోమల పిచికారి చేయాలని, అదేవిధంగా త్వరితగతిన డ్రైనేజ్ నిర్మాణాన్ని చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## సమస్యలపై అధికారులు స్పందించడం లేదు

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ : సమస్యలను పరిష్కరించాలని ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ సెల్లో ఫిర్యాదులు చేసిన అధికారులు స్పందించడం లేదని అలసత్వం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి హనుమకొండ కలెక్టర్ సిక్తా పాట్నాయక్ వినతి పత్రం అందించారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై గ్రీవెన్స్ సెల్ లో వినతి పత్రాలు అందజేసిన చర్యలు మాత్రం శూన్యమన్నారు. చాలామంది ప్రజలు ఎంతో దూరం నుంచి సమస్యలు విన్నవించుకోవడం కోసం వస్తుంటే అవి పరిష్కారం అవుతున్నాయో లేదో అని అనుమానం వ్యక్తం అవుతున్నాయి వినతి పత్రాలు తీసుకోవడం తప్ప వాటికి మాత్రం పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన స్పందించాలని చెప్తుంటే ఇక్కడ మాత్రం దానికి విరుద్ధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు సమస్యల మీద ఇచ్చిన వినతి పత్రాలపై స్పందించాలని అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తిరుపతి వినతి పత్రంలో కలెక్టర్ ను కోరినట్లు తిరుపతి తెలిపారు.



### రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి

తొర్రూర్. ఫిబ్రవరి .26 .మేజర్ న్యూస్ .(సూర్య): ప్రతి ఒక్కరూ రక్తదానం, చేసి ప్రాణదాతలుగా, నిలవాలని తొర్రూర్ (సి ఐ )టి సంజీవ అన్నారు ..సోమవారం, చాంబర్ ఆఫ్ కామర్స్, సహకారంతో( మేమున్నాం) సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, (హనుమకొండ) సంయుక్తంగా ,డివిజన్ కేంద్రంలోని చాంబర్ .ఆఫ్. కామర్స్ .భవనంలో ,రక్తదాన, శిబిరం ,ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి మేమున్నాం, స్వచ్ఛంద ,సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి వెంకన్న ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు.సిఐ సంజీవ మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం కార్యక్రమంలో 140 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాపాయంతో ఉన్న వాళ్లను ప్రాణదాతలుగా అవుతారని గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో ,తొర్రూర్ ,ఎస్సై,, జగదీష్ ,తోరూర్ ,.ఎంపీపీ. తూర్పాటి, చిన్న. అంజయ్య,, జడ్పీ ఫ్లోర్ లీడర్, మంగళపల్లి. శ్రీనివాస్ ,,ప్రముఖ వైద్యులు. డాక్టర్ .రాజేందర్ రెడ్డి, యాదగిరిరెడ్డి కిరణ్ కుమార్, ఉపేందర్ ,,తొర్రూర్ ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ నర్కుటి. సంస్థ గజానంద్ సంస్థ ఉపాధ్యక్షుడు పేర్ల సమ్మయ్య ప్రధాన కార్యదర్శి చిల్లు వెంకటేష్ కార్యదర్శి పేర్ల ముత్తయ్య కోశాధికారి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫార్ సాఫ్ట్వేర్ కంపెనీ నిధులతో

## ఆర్డిఎఫ్ కట్టడాలు పూర్తి



పర్వతగిరి (ఫిబ్రవరి 26) సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని రోల్లకల్ ఆర్డీఎఫ్ పాఠశాలలో నూతనంగా స్టేజి నిర్మాణము అదనపు గదుల ను ఇన్ఫార్ సాఫ్ట్వేర్ ఆర్థిక సహాయంతో పూర్తి చేసినట్లు ఆర్డిఎఫ్ సెక్రటరీ అడ్డాల కిరణ్ తెలిపారు. సోమవారం ఇన్ఫార్ కంపెనీ ప్రతినిధులు వివిధ దేశాల ప్రతినిధులతో కలిసి రోల్లకల్లు గ్రామంలోని పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో పాటు విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చు అని అన్నారు. ఇంకా పాఠశాలకు కావలసిన అదనపు వసతుల కోసం అదనపు నిధులను కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రాములు తదితరులు పాల్గొన్నారు.



# పొదుపు జీవితానికి మలుపు లాంటిది

## భారతీయ పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు నూనె కుమారస్వామి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పొదుపు జీవితానికి మలుపు లాంటిదని ప్రతి ఒక్కరూ పొదుపు చేయడాన్ని అలవర్చుకోవాలని భారతీయ పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార పరిమిత సమితి మగ్దుంపురం అధ్యక్షులు నూనె కుమార స్వామి అన్నారు. సోమవారం చెన్నారావుపేటలో శ్రమశక్తి పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార పరిమిత సంఘం 24వ వార్షిక మహాసభ సమావేశాన్ని సంఘం అధ్యక్షులు ముత్యం సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 16న 2000 సంవత్సరంలో 175 మంది సభ్యులతో ప్రారంభమైన సంఘం ఇప్పటివరకు 634 మంది సభ్యులతో నడుచుకుంటూ 24వ వార్షిక మహాసభ నిర్వహించుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. సంఘ పాలకవర్గ సభ్యులు, సభ్యులంతా కలిసి సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలన్నారు. సంఘంలోని సభ్యులు అప్పుగా తీసుకున్న డబ్బులను ఎప్పటికప్పుడు తిరిగి చెల్లిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం 2023 వ సంవత్సరం వార్షిక నివేదికను ఆమోదించారు. అనంతరం సంఘం అధ్యక్షులు ముత్యం సాంబయ్య, పాలకవర్గ సభ్యులు శ్రీరామోజు ఉపేంద్ర చారి లు 65 సంవత్సరాలు పూర్తి కావడంతో పాలకవర్గ పదవులను కోల్పోయారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే వారు సంఘానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు దొంతి సాయిలు, పాలకవర్గ సభ్యులు శ్రీ రామోజు ఉపేంద్ర చారి, ఎడ్ల రమేష్, దొనికెల వీరయ్య, పులి రమేష్, సూత్రపు సుధాకర్, జెట్టబోయిన వీరభద్రయ్య, సూర రంజిత్, శంకేసి రంజిత్ కుమార్, మెంతుల రమేష్, తౌటి రవి, ఘనకులు బొనగాల శ్రీనివాస్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ వాట్సాప్ గ్రూపులను నమ్మొద్దు

## మొగుళ్ళపల్లి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య: సైబర్ నేరగాళ్లు ప్రముఖ బ్యాంకుల పేరుతో వాట్సాప్ గ్రూపులను క్రియేట్ చేసి.. గ్రూప్ సభ్యులుగా చేర్చుకొని. .మాయ చేస్తున్నారని, అలాంటి వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలని మొగుళ్ళపల్లి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ ప్రజలకు సూచించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ ఆన్లైన్ మోసాలు ఎక్కువవుతున్నాయని, ఒకప్పుడు దీనికి అమాయక, నిరక్షరాస్య ప్రజలు మాత్రమే బలయ్యేవారని, కానీ ఇప్పుడు మాత్రం అన్ని తెలిసిన వారు కూడా బురిడీ గాళ్ళ మాయలో చిక్కుకుంటున్నారని వాపోయారు. ఫేక్ వాట్సాప్, ఫేస్ బుక్ ల ద్వారా వచ్చే కాల్స్, మెస్సేజీలకు స్పందించి బ్యాంక్ లావాదేవీల సమాచారం ఇస్తే..నిలువ దోపిడీకి గురవ్వక తప్పదన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కకుండా ప్రజలు ఫేక్ వాట్సాప్, ఫేస్ బుక్ అకౌంట్లకు దూరంగా ఉండాలని, ఫేక్ గ్రూప్స్ అకౌంట్స్ లో మీరు ఉన్నట్లయితే వెంటనే వైదొలిగి అధికారిక సోషల్ అకౌంట్లను మాత్రమే ఫాలో అవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

## నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ సోమవారం పరామర్శించారు. మండలంలోని కందిగడ్డ(ఔ సుల తండ) కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త సహదేవుడ మోహన్ గుండె పోటుతో మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మృతుడి స్వగృహానికి చేరుకొని మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ సిద్దన రమేష్, మాజీ సర్పంచ్ భూక్య భద్రు నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దేవేందర్, బాపునగర్, బోడ మాణిక్యాం తండా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్, నర్సు నాయక్, నాయకులు భాస్కర్, రవీందర్, మోహన్, వీరన్న, బాల్ సింగ్, జన్ని, బాల, తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

## నిధుల కోసం కలెక్టర్ కు నివేదిక




మహాదేవపూర్, ఫిబ్రవరి 26. మేజర్ న్యూస్ సూర్య: రానున్న వేసవికాలంలో లో మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి నిధుల మంజూరు కోసం జిల్లా కలెక్టరుకు నివేదిక అందజేస్తామని మహాదేవపూర్ ఎంపీపీ బి.రాణీరామారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం ఎంపీపీ బి. రాణీరామారావు అధ్యక్షతన వేసవిలో నీటి ఎద్దడి నివారణకై ఏర్పాటు చేసిన మండల ప్రత్యేక సమావేశంలో మండలంలోని యాంకపల్లి, కిష్టరావుపేట, సూరారం చంద్రుపల్లి.గ్రామాల్లో నూతన బోర్లు వేయుటకు తీర్మానం చేశారు. మండలం లోని 62 చేతి పంపుల్ని మరమ్మత్తు చేయుటకు, గ్రామపంచాయితీ మోటార్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టరుకు కోరుతూ తీర్మానం చేశారు. మండలంలో 18 మందికి కేవలం ముగ్గురు ప్రత్యేక అధికారులు మాత్రమే సమావేశానికి హాజరు కాగా సమావేశానికి రాని 15 మంది ప్రత్యేక అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరును కోరుతూ తీర్మానం చేశారు.మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు కు భారత రత్న ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వం కు, మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు జయంతి అధికారికంగా నిర్వహించుటకు ఉత్తర్వులు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వంకు ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రివంగా తీర్మానం చేశారు. సమావేశంలో జడ్పీటీసి గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు సుధాకర్, దుర్గయ్య , ఎంపీవో ప్రసాద్ ,ఆర్ డబ్ల్యూ ఏ ఈ వినయ్,పలు గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరు చేసి లబ్ధిదారులకు పట్టాలిచ్చింది

## ఇల్లు నిర్మిస్తుంటే అధికారులు ఇప్పుడు అడ్డుపడుతున్నారు

## తమ సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

కేసముద్రం,ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): నిరుపేదలమైన తమకు గత ప్రభుత్వం ఇంటి స్థలం మంజూరు చేసి,ఇంటి పట్టాలిచ్చిందని, తీరా ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేస్తుంటే ప్రస్తుతం అధికారులు అడ్డుకుంటున్నారని, తమ ఇంటి స్థలాలను తమకు అప్పగించి న్యాయం చేయాలని,ఇండ్లు నిర్మించుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతూ బాధితులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. లబ్ధిదారులు మడిపెద్ది వెంకటేష్,వెంకన్న,నరేష్ విజేందర్,మల్లేష్,గణేష్ సౌజన్య తో పాటు పలువురు లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ కు అందజేసిన వినతిపత్రంలోని వివరాల ప్రకారం...కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, భూక్యారామ్ తండా గ్రామపంచాయతీల పరిధిలోని 45 మందికి కథ ప్రభుత్వం ఇంటి స్థల నివాస పత్రములు అందజేసినట్లు తెలిపారు. దీంతోపాటు లబ్ధిదారులకు ఇంటి స్థలం అలాట్మెంట్ చేయాలని 28 డిసెంబర్ 23న తహసిల్దార్ కు లెటర్ సైతం రాసినట్లు తెలిపారు. దీంతో తమకు సీరియల్, నెంబర్, హద్దులు కేటాయించమని 27 జనవరి 2024న మరొక లెటర్ సైతం రాసినట్లు తెలిపారు. అనంతరం మండల ఆర్ ఐ వచ్చి తమకు నెంబరు, హద్దులను కేటాయించినట్లు తెలిపారు.తమకు కేటాయించిన స్థలమును చదును చేసి ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసినట్లు తెలిపారు. తమలో ఓ లబ్ధిదారుడు 22 ఫిబ్రవరి 2024న ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిస్తుండగా రెవెన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్ వారు వచ్చి నిర్మాణ పనులను ఆపివేసినట్లు తెలిపారు. ప్రభుత్వమే ఇంటి స్థలం మంజూరు చేసి,నిర్మాణ పనులు ఆపడంలో అంతర్యమేమిటని, బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడితోనే ఈ విధంగా చేస్తున్నారని జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో లబ్ధిదారులు ఆరోపించారు.ఇట్టి విషయమై సమగ్ర విచారణ జరిపించి తమకు పంపిణీ చేసిన ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణ పనులు జరిగేలా చూడవలసిందిగా కేసముద్రం మండల తహసీల్దార్ ను ఆదేశించాలని పలువురు లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

చిట్యాల, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వం మాడల్ కళాశాలలో లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ కరుణాజీ, మాడల్ కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపల్ రాకేష్ లు తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, కస్తూర్బా గాంధీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాల లకు చెందిన విద్యార్థులు రేపటి నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు 29 నుండి రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నట్లు వారు చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 321 మంది, ద్వితీయ సంవత్సరంలో 333 మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరవుతారని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 8 గంటల వరకే చేరుకోవాలని పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని కర్ణాజీ, డివో మురళీకృష్ణలు చెప్పారు.

## శ్రమశక్తి పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులుగా సూత్రపు సుధాకర్ ఉపాధ్యక్షులుగా దొంతి సాయిలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): శ్రమశక్తి పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార పరిమిత సంఘం అధ్యక్షులుగా సూత్రపు సుధాకర్, ఉపాధ్యక్షులుగా దొంతి సాయిలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చెన్నారావుపేట గ్రామంలో సోమవారం శ్రమశక్తి పురుషుల సంఘం 24వ వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ సభలో నూతన అధ్యక్షులుగా సూత్రపు సుధాకర్, ఉపాధ్యక్షులుగా దొంతి సాయిలును పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## వేసవిలో నీటి ఎద్దడిని అధిగమించాలి



పర్వతగిరి( ఫిబ్రవరి 26 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం ఎంపీడీవో శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని సూచించారు. గ్రామాలలోని బోర్ వెల్స్ మరియు మోటార్లను బాగు చేయించుకొని ఉండవలెనని తెలిపారు మరియు పైపులైన్ లీకేజీలను గేటు వాల్ లీకేజీలను రిపేర్లు చేయించు కోవాలని ఆదేశించారు. గ్రామ ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి రాకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఇచ్చారు మరియు ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్లకు తప్పనిసరిగా లేబర్ వంద మందికి తగ్గకుండా తీసుకురావాలని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పని జరిగే విధంగా చూడాలని అన్నారు.పని ప్రదేశంలో మంచినీటి వసతి మరియు షెడ్ నెట్ వసతి కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 28న అన్ని పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్. ఎండి. అబ్దుల్ హై

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ : ఈనెల 25న జిల్లాలోని అన్ని పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్. ఎండి. అబ్దుల్ హై పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.ప్రముఖ భౌతికశాస్త్ర పరిశోధకుడు చంద్రశేఖర్ వెంకటరామన్ 1928 ఫిబ్రవరి28 న రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం అని తెలిపారు. సైన్స్ దినోత్సవ వేడుకలలో విద్యార్థుల్లో సైన్స్ పై ఆసక్తి పెంచే కార్యక్రమాలు వ్యాసరచన పోటీలు, క్విజ్, సైన్స్ సెమినార్, చిత్రలేఖనం,సైన్స్ పుస్తక ప్రదర్శన,సైన్స్ పరికరాల ప్రదర్శన, బోధనభ్యాసన సామాగ్రి తయారీ,సైన్స్ ప్రాజెక్టులు,శాస్త్రవేత్తలపై ఉపన్యాస కార్యక్రమాలు, విజ్ఞాన మేళ లాంటి కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు పేరెంట్స్ కమిటీ, స్థానికుల సహకారంతో ప్రోత్సాహకాలు అందజేయాలని సూచించారు. మరింత సమాచార కోసం జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామిని 9490112848 నెంబర్ పై సంప్రదించాలని ఆయన తెలిపారు.

# సాక్షర భారతి ఉద్యోగులను తిరిగి చేర్చుకోవాలి



భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 ( సూర్య మేజర్ న్యూస్ ): వయోజన విద్యాశాఖలోని మాజీ సాక్షర భారత్ మండల , గ్రామ కో-ఆర్డినేటర్లకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు వినతిపత్రం సమర్పించారు.వయోజన విద్యాశాఖ ఆధ్వర్యములో నిర్వహించబడిన సాక్షరభారత్ కార్యక్రమంలో పని చేసిన మండల, గ్రామ కో-ఆర్డినేటర్లము ప్రభుత్వ జీ.ఓ నెంబర్ 203,71,80 ప్రకారం పూర్తి స్థాయి కాంట్రాక్టు ఉద్యోగులుగా 2010సం. నుండి 2018మార్చి 31 వరకు అనగా 9సంవత్సరాల పాటు అక్షరాస్యతా కార్యక్రమాలతో పాటు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ఎంతో చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి మా సేవలు అందించాము. మన ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం చేసిన అనేక పోరాటాలలో పాల్గొని ప్రత్యేకంగా కొడంగల్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర కూడా చేసాము. సకల జనుల సమ్మెలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నాము.మాయొక్క విద్యార్హతలు డిగ్రీ /పీజీ తో పాటు బిఈడి , కంప్యూటర్ పరిజ్ఞానం కూడా కలిగివున్నాము. కానీ మేము 9సంవత్సరాల పాటు కేవలం అతి తక్కువ గౌరవ వేతనాలతోనే పని చేశాము. 31మార్చి 2018లో సాక్షరభారత్ కార్యక్రమం గడువు ముగియడంతో మన రాష్ట్ర వ్యాప్తంగా 443 మంది మండల కో-ఆర్డినేటర్లు 17863 మంది గ్రామ కో ఆర్డినేటర్ల మాకు తీవ్రమైన అన్యాయం జరిగింది. అ తదుపరి కరోనా మహమ్మారి వలన ప్రవేటు రంగంలో కూడా సరైన ఉద్యోగ అవకాశాలు లేక నేటి వరకు ఎన్నో రకాల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాము.ఇట్టి విషయాన్ని మన మాజీ ముఖ్యమంత్రి దృష్టికి 2019 ఫిబ్రవరి లో ప్రగతి భవన్ లో (నూతన సర్పంచ్ లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో) లు గా హాజరైన కొంత మంది ఎం సి ఓ లము ముఖ్యమంత్రి కి విన్నవించుకోగా మా గోడు విని ఎంతో సహృదయంతో స్పందించి తక్షణమే మాకు న్యాయం చేయాలనీ ప్రక్కనే ఉన్న అధికారులకు సూచించారు. కానీ నేటికీ మాకు న్యాయం జరగలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత్ జోడో యాత్ర లో రాహుల్ గాంధీ ని కలిసి వినతి పత్రం ఇచ్చి మా బాధలు చెప్పుకోగా రాబోయే మన ప్రభుత్వం లో మీకు తప్పకుండా న్యాయం జరుగుతుంది అని హామీ ఇచ్చారు కావునామేము ఎంతో నమ్మకం తో వున్నాము.2010 సం: నుండి 2018 సం.వరకు సాక్షర భారత్ కార్యక్రమం భారత దేశం అంతటా నిర్వహించబడింది. మన తోటి తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో సాక్షరభారత్ మండల , గ్రామ కో-ఆర్డినేటర్లకు ఆ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లో ఎల్ సి .నంబర్ ... ఎస్ ఏ సి 11021/10/2023 ఈడి .ఎస్ ఏ సి . తేదీ..21/04/2023. వారికి ఉద్యోగ అవకాశం కల్పించారు వారికి న్యాయం జరిగింది. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా ఏర్పాటు చేసే న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంలో గత సాక్షరభారత్ ప్రోగ్రాం లో ఎంతో అనుభవం కలిగిన మండల, గ్రామ కో-ఆర్డినేటర్లకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.

# జీవో 317 సబ్ కమిటీ నియమించడం హర్షనీయం

### పిఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత



మహాదేవపూర్. ఫిబ్రవరి 26. మేజర్ న్యూస్ సూర్య: జీవో 317 సబ్ కమిటీ వేయడం పట్ల పి ఆర్ టి యు తెలంగాణా జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎస్ సి కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీ దామోదర రాజనర్సింహా వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహా చైర్మన్ గా జీవో నెంబర్ 317 పై త్రిసభ్య కమిటీని నియమించడం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి మరియు జోన్లవారీగా ప్రమోషన్లలో నష్టపోయిన వారికి కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులకి సత్వరమే న్యాయం జరగేలా ఈ నివేదిక ఉండాలని కోరారు. సాధ్యమైనంత త్వరితగతిన ప్రభుత్వానికి అందజేయాలని కోరారు.ఇప్పటికే గత ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల చాలా సమస్యలు అలాగే ఉన్నాయని ఏ ఒక్కటి కూడా సరిగా పూర్తి చేయకుండా అసంపూర్ణంగా వదిలేశారని అన్నారు.ఈ ప్రభుత్వంలోనైనా అలా జరగకుండా నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని, సత్వరమే ఈ వేసవి సెలవుల్లో ఆగిపోయిన ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా సమస్యగా మారిన పండితుల వ్యాయామ ఉపాధ్యాయుల ఉన్నతీకరణ విషయంలో తొందరగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలనికోరారు ,అలాగే టెట్ విషయంలో కూడా ఉపాధ్యాయులందరికీ సమన్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారములోకి వచ్చినాక ఉద్యోగ ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా మారిన కొత్త పెన్షన్ విధానాన్ని(సి.పి.యస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకొస్తామని మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగింది కావున దానిని కూడ సత్వరమే రద్దు పరిచేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా బాధ్యులు ఎల్కటి శరత్,రత్న. లచ్చిరెడ్డి,మహేష్, కుమారస్వామి,కురసం అశోక్,అనిల్ కుమార్. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులల్లో సృజనాత్మకతను వెలికితీయటమే ఎస్ఎఫ్ఐ లక్ష్యం

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు



మహాదేవపూర్ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ సూర్య, విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే ఎస్ ఎఫ్ ఐ లక్ష్యమని జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కుమ్మరి రాజు అన్నారు. సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర బాలికల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇలాంటి పరీక్షల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని ఉన్నత స్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలే కాకుండా ఇలాంటి పరీక్షల ద్వారా విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా ఎంతో ఉపయోగపడతాయని ఆయన వివరించారు అదేవిధంగా మా యొక్క పదవ తరగతి ప్రతిభ పరీక్షలకు సహకరించిన పాఠశాలల యాజమాన్యాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పాఠశాల కార్యదర్శి చేకుర్తి రామ్ చరణ్, మహాదేవపూర్ మండల నాయకులు సుమన్, ఉన్నత పాఠశాల స్కూల్ ఇన్చార్జ్ సతీష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.